# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 110 పేజీలు - 6 శుక్రవారం 14 మార్చి 2025


## ఛత్తీస్‌గఢ్ లో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

**తొలి అక్షరం/ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో9 మంది తలలపై రూ. 24 లక్షల రివార్డు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పిఎఫ్ పోలీస్‌ల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్టు తెలిపారు. అలాగే ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ. 5 లక్షలు, మరో ఆరుగురిపై రూ. లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. గంగలూరు ఏరియా కమిటీ లో వివిధ హోదాల్లో చురుకుగా ఉన్నవారేనని చెప్పారు.వీరి లొంగు బాటు వెనుక డిస్ట్రిక్ట్ రిజర్వు గార్డు, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ , సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలకపాత్ర పోషించి నట్టు ఎస్పీ వివరించారు. వీరంతా లొంగిపోయినట్టు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు.



- 22న జెఏసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం
- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి13:** కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన వివరాలు 2లో

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్





**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. వివరాలు 2లో

## 15 నుంచి ఒంటిపూట బడులు



**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశా లకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని వివరాలు 2లో

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్



**తొలి అక్షరం/హైదరాబాద్ 13:** తెలం గాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానా లకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానా లకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం తో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి వివరాలు 2లో

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

☛కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం☛వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు☛రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:**పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో వివరాలు 2లో

# ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

☛మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ

**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు



తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.



## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

- జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

## స్పీకర్ ను బెదిరించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడారు: శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:**గవర్నర్ ప్రసంగానికి సంబంధం లేనివి మాట్లాడితేనే మా సభ్యులు స్పందించారని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్పీకర్ ను బెదిరించేలా మాట్లాడిన వ్యాఖ్యలు ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డికి శ్రీధర్ బాబు రీకౌంటర్ ఇచ్చారు. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. పదేళ్లలో



వాళ్లేం చేశారు.ఏడాదిలో తామేం చేశామో.. చెప్పే ప్రయత్నం చేశామని తెలియజేశారు. 14 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టామని పేర్కొ న్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం చేయలేదో ప్రజలకు చెప్పామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

☛సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం☛బిజెఎల్పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం





## రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెూలీ శుభాకాంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** హెూలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దినదినాభివృద్ధి సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుకలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకొని హెూలీ ప్రాముఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడాలేకుండా ఉత్సాహంగా జరుపుకొనే హెూలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.



## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాటా ్లడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమాన కరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హెూదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

- **జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మార్చి13:** రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

- **సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం**
- **బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం**




**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ ఆర్థికంగా ఎదిగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అనుభవం కలిగినది, పాత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాం' అని ఆయన వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ, 'కేంద్రం పెద్దన్న లాగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. బీజేపీ నేతలు తులం బంగారం గురించి మాట్లాడుతున్నారు. 15 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పారు, ఏమైపోయాయి? రైతులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ వారి కోసం ఉరి చట్టాలు తీసుకొచ్చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు' అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే నిధులను కేంద్రం తిరిగి ఇవ్వడం లేదు. పైగా, బాత్రూంలపై, రేషన్ షాపులపై బీజేపీ నేతల ఫోటోలు పెట్టాలని చెబుతున్నారు' అని మంత్రి మండిపడ్డారు. 'రైతు రుణమాఫీపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కానీ, తెలంగాణ ప్రభుత్వం నిర్మల్ నియోజకవర్గంలో 23,906 మంది రైతులకు రూ.202.55 కోట్ల రుణ మాఫీ చేసింది. రెండు లక్షల లోపు రుణమాఫీ అమలు చేయడం ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తున్నాం. నిర్మల్‌కు వచ్చి దీనిపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమాన్ని ఒక్క అడుగు కూడా తగ్గించదని, అభివృద్ధే తమ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీజేపీ అనవసర విమర్శలు చేయడం మానేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

## ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొన్నాం

- **ఈ సస్పెనషన్ ఓ లెక్క కానేకాదు: జగదీశ్ రెడ్డి**




**తొలి అక్షరం/హైదరాబాద్: మార్చి13:** ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదని అన్నారు. శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన. స్పీకర్ పెద్దమనిషిగా.. రెఫరీగా ఉంటారు కాబట్టి.. ఆయనను పదేపదే రిక్వెస్ట్ చేశాను. కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు 1.20గంటలు మాట్లాడారు. అప్పుడు మా సభ్యులు అభ్యంతరం తెలుపలేదు.. వారు సాఫీగా మాట్లాడుకున్నరు' అని తెలిపారు.స్పీకర్ నాకు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాట్లాడేందుకు కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చారు. నేను దానికి సంబంధించి రాత్రి జిల్లాలోని రైతులు, అన్నివర్గాల ప్రజలతోని మాట్లాడాను. వాళ్ల సమస్యలను ఎలా ప్రతిబింబించాలి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పొలాలు, అక్కడ రైతులు చెబుతున్న బాధలు.. వివిధ వర్గాల ప్రజలు ఎలా మోసపోయోమని చెబుతున్నరో.. వాటన్నింటిని శాసనసభలో మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. అందులో ఎక్కడా ఒక్క తప్పుమాట, పొరపాటు మాట.. స్పీకర్‌ను కించపరిచే మాట లేదు. ప్రభుత్వాన్ని నిలదీసే మాట ఉంది. ప్రభుత్వం బట్టలు విప్పే మాట ఉంది.. ఉండి తీరుతుందని అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షంగా మా బాధ్యత అన్నారు. శాసనసభలో ఆపినంత మాత్రానా.. ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఆపలేరు' అని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

# దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మార్చి13:** అహర్నిశలు దళితుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న దళితుల పక్షపాతి కరాటే శ్రీరామ్ దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సంఘ సేవకులు,బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, నాచారం దళిత సంఘాల జేఏసీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కరాటే శ్రీరామ్ ను శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ సలహాదారులు నల్లా రాధాకృష్ణ,పోగుల వెంకటరమణా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వీర ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో మహిళకు మూడు నెలల జైలు శిక్ష

**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 13:** చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒక మహిళకు మెట్ పల్లి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ మూడు నెలల జైలు శిక్షతో పాటు, రూపాయలు 60,000/- జరిమానా విధించారు.గురువారం ఫిర్యాదు దారు తరపు న్యాయవాది పసు నూరి శ్రీనివాస్ చెప్పిన వివరాల ప్ర కారం మెట్ పల్లి పట్టణానికి చెంది న బత్తుల చిన్నయ్య 2017 సంవ త్సరం లో బోదాసు లింగమ్మ అనే మహిళకు రూపాయలు 85, 000/- అప్పుగా ఇచ్చి గ్యారంటీగా ఆంధ్రా బ్యాంక్ చెక్కు తీసుకున్నాడు. ఒ ప్పందం ప్రకారం సరైన సమయం లో ఆమె డబ్బులు తిరిగి చెల్లించ కపోవడంతో ఆమె ఇచ్చిన చెక్కుని చిన్నయ్య బ్యాంకులో వేసుకోగా ఆ మె ఖాతాలో డబ్బులు లేకపోవడం తో అట్టి చెక్కు బౌన్స్ అయ్యి వెన క్కి వచ్చింది.దీంతో ఆయన చేసే దేమి లేక అన్ని ఒరిజినల్ డాక్యు మెంట్స్ ని కోర్టుకి సమర్పించి కేసు ఫైల్ చేయాగ మెట్ పల్లి కోర్టు సిసి నెంబర్ 396/2017 ద్వారా క్యా లండర్ కేసు రిజిస్టర్ చేసి లింగమ్మ కి నోటీసులు పంపించింది. నోటీసు లు అందుకున్న లింగమ్మ కేసు న డుస్తున్న సమయంలో చిన్నయ్యకి విడతలవారీగా దాదాపు 25000 డబ్బులు చెల్లించినప్పటికీ సాక్ష్యా ల్ని పరిశీలించిన కోర్టు చివరికి ఫి ర్యాదు దారునికి నెలరోజులోపు రూపాయలు 1,45,000/- చెల్లిం చాలని,లేకుంటే 3 నెలలు సాధార ణ జైలు శిక్ష అనుభవించాలని కో ర్టు తీర్పు చెప్పింది.

## జిల్లా ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 13:** హెూళీ పండు గను పురస్కరించుకుని కలెక్టర్ పి. ప్రావిణ్య జిల్లా ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వే షాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలం దరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాం క్షించా రు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరు పుకో వాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్ర దాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

**తొలి అక్షరం/చిట్యాల మార్చి 13:** చిట్యాల మండల కేంద్రం టౌ%అ%న్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ గారి తాతగారైన బుర్ర కనకయ్య గారు మరణించినందున చిట్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల నాయకులు జిల్లా నాయకులు అందరూ కలిసి కనకయ్య గారి చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు%ౌ% వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , జిల్లా కార్యదర్శి చిలకల రాయ కొమురు , చిట్యాల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కామిడీ రత్నాకర్ రెడ్డి , మాజీ పిఎస్ఎస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాసరావు, పుల్ల రవితేజ , ఆకుల ఆది రెడ్డి, ఆకుల రవి , మాజీ సర్పంచ్ గజ్జి రవి , నాయకులు సిరిపురం కుమారస్వామి ,ఎండి రాజ్ మహమ్మద్ , శనగరపు భద్రయ్య, టీచర్ ఉమ్మగాని సత్యనారాయణ , గంగాధర్ రవి , ఆరేపల్లి నరసింహ రాములు ,శనిగరం మొగిలి, బైరం రామకృష్ణ , మాజీ సర్పంచ్ పుల్లూరి సతీష్, చిలుమల రాజమౌళి ,మొగిలి పుల్ల సమ్మయ్య , ఈగ కోటి సరిగమలు సది, బుర్ర కరుణాకర్ బుర్ర మల్లేష్ అల్లం రాజు , పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

- విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలి
- హాజరైన మండల విద్యా శాఖ అధికారి మనోహర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ చౌహన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- ప్రతి ఒక్క విద్యార్థులు బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు పూలే సావిత్రిబాయి అడుగుజాడల్లో నడవాలి





**తొలి అక్షరం/ఫరూక్ నగర్, మార్చ్13:** వారం రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు మండల విద్యా శాఖ అధికారి టి.మనోహర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్.. గురువారం ఫరూక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సీ ఎస్టీ, హాస్టల్, ఫరూక్ నగర్ పదవ తరగతి పరీక్షలు రాసే బాలుర, బాలికలకు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పవన్ చౌహన్ లతో కలిసి మండల విద్యా శాఖ అధికారి రైటింగ్ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, రాబోయే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా రాసి అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కోసం, విద్యా వ్యవస్థ కోసం ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఆకాష్ నాయక్ చేస్తున్న సేవలను మండల విద్యా శాఖ అధికారి, మనోహర్ జిల్లా (ఏఐఎస్ఎఫ్) అధ్యక్షులు పవన్ చౌహన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శైలజ, శంకరయ్య , తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయుల బృందం, ఏఐఎస్ఎఫ్ నాయకులు, శ్రీను, అరుణ్, రాజేష్, సునీల్, చందు, తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుబంధుపై ఓ రైతు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జర్నలిస్టులను అరెస్టు చేస్తారా?

- ఇదెక్కడి ప్రజాస్వామ్యం
- మహిళా జర్నలిస్టులను అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్13:** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జర్నలిస్టులు వార్తలను ప్రసారం చేస్తుంటే అప్రజా స్వామి ఇక పద్ధతిలో మహిళా జర్నలిస్టులు అని కూడా చూడకుండా అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు నిధుల విడుదలలో అలసత్వం వహించడం పట్ల రైతు తమ ఆవేదనను వ్యక్తం చేసిన తీరును మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవుల్ తమ యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేస్తే, వివరణ ఇవ్వవలసిన ప్రభుత్వం జర్నలిస్టులను అరెస్టు చేయడం దురదృష్టకరమని, జర్నలిస్టులో అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ లోపాలు ఉంటే ప్రశ్నించే హక్కు మీడియాకు ఉంటుందని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత జర్నలిస్టులకు ఉంటుందని విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడమే కాకుండా జర్నలిస్టులను నిర్బంధించడం భావ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అరెస్ట్ అయిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు

- తెలుగు పాఠ్యపుస్తకాలలో మొల్ల రచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రభుత్వ అధికారిక వేడుకలుగా మొల్ల జయంతిని ప్రకటించాలని కోరారు





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్13:** షాద్ నగర్ పట్టణంలో బీసీ సేన ఆధ్వర్యంలో తెలుగు భక్తి సాహిత్యంలో వెలుగు నింపిన మొల్ల మహాకవి జయంతి వేడుకలను బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, “మొల్ల తెలుగు సాహిత్యంలో సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. సామాన్య కుటుంబం నుంచి వచ్చి గొప్ప భక్తి కవయిత్రిగా ఎదిగారు. ఇలాంటి మహనీయుల జయంతులను ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా నిర్వహించాలి” పాఠ్య పుస్తకాల్లో ఆమె రచనలు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం బిసి సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప అసెంబ్లీ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల్ బి సి సేన అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ బీసీ సేన ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్ షాద్నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ అసెంబ్లీ మహిళా బీసీ సేన ప్రధాన కార్యదర్శి సౌజన్య అసెంబ్లీ మహిళా బీసీ సేన ప్రచార కార్యదర్శి చెరుకు మమత షాద్నగర్ టౌన్ బీసీ సేన ఉపాధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ షాద్నగర్ టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి షాద్నగర్ గ్రంథాలయ కోశాధికారి రవి గౌడ్ శ్రీనివాసులు చందు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం..కల్యాణోత్సవం..

- వేలాది మంది తరలివచ్చిన భక్తులు
- విద్యుత్తు కాంతులతో తిరుపతమ్మ గుడి
- వేదమంత్రాల మంత్రోచ్ఛారణలతో తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణం
- కల్యాణ అనంతరం దాతల సహకారంతో మహాఅన్నదాన వితరణ





**తొలి అక్షరం/నర్సింహులపేట,మార్చి13:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి 15వ వార్షిక కల్యాణం గురువారం రాత్రి భక్తుల జయ జయ ధ్వానాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం నుండే ప్రధానార్చకులు బ్రహ్మర్షి మహేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం కార్యక్రమాలు నిర్వహించారు.దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొత్త సురేందర్ రెడ్డి,ముఖ్య కార్యనిర్వహణ అధికారి కొత్త వెంకటమ్మ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల సాక్షిగా అమ్మవారు స్వామివార్ల కల్యాణ ఘట్టం కమనీయంగా సాగింది.భక్తులు విశేషంగా తరలిరాగా అనంతరం స్వామివారి తాళిబొట్టును భక్తులకు చూపించి కల్యాణం జరిపించారు.కల్యాణం అనంతరం దాతలు తొర్రూరు మాజీ సర్పంచ్ శౌంటిరెడ్డి గోపాల్ రెడ్డి,వరలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు.భక్తులు దాతలతో పాటు మండల వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ ప్రముఖులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంవత్సరం మార్చి రెండవ గురువారం రోజున ప్రపంచ కిడ్నీ దినోత్సవం



- ప్రపంచ కిడ్నీ దినోత్సవం థీమ్ "మీ కిడ్నీలు బాగున్నాయా? ముందుగానే గుర్తించండి
- కిడ్నీ దినోత్సవంనిర్వహించిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూపరింటెండెంట్ మరియు హెల్త్ ఎడ్యుకేటెడ్ జె శ్రీనివాసులు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్13:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి డయాలసిస్ సెంటర్లో ప్రపంచ కిడ్నీ దినోత్సవం నిర్వహించిన డాక్టర్ శ్రీనివాస రెడ్డి మరియు వారి వైద్య సిబ్బంది. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరము 2025 ప్రపంచ కిడ్నీ దినోత్సవం థీమ్ మీ కిడ్నీలు బాగున్నాయా? ముందుగానే గుర్తించండి. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడండి.ఈ టీం యొక్క ముఖ్య ఉద్దేశము కిడ్నీల సంక్లిష్టదను నివారించడానికి, మరియు దీర్ఘకాలిక మూత్రపిండాల ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి, మూత్రపిండాల వ్యాధిని ముందుగా గుర్తించడంపై తెలియచేస్తుంది అని డాక్టర్ శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా చాలామంది తీసుకునే ఆహారపు అలవాట్ల వలన, అనగా ఫాస్ట్ ఫుడ్ ను తినడం వలన, ఆల్కహాల్ ను సేవించడం వలన , స్మోకింగ్ చేయడం వలన మరియు సరియైనన్ని మంచినీళ్లు తాగకపోవడం వలన కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని తెలియజేశారు. అందువలన ప్రజలందరికీ కిడ్నీ వ్యాధుల గురించి అవగాహన కలిగించి, త్వరగా పరీక్షలు నిర్వహించి, వ్యాధిని గుర్తించి, సరైన చికిత్స ఇచ్చినట్లయితే, కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. హెల్త్ ఎడుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి రెండవ గురువారం రోజున ప్రపంచ కిడ్నీ దినోత్సవం నిర్వహిస్తారు అని చెప్పారు. ప్రతి సంవత్సరం ప్రతి 10 మంది లో ఒకరు దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి తో బాధపడుతున్నారని, ఈ వ్యాధి జన్యు పరంగా కూడా రావచ్చని, మరియు ఈ వ్యాధి మధుమేహం తో బాధపడుతున్నారు, అధిక రక్త పోటు తో బాధపడుతున్నారు మరియు ఎక్కువగా ఆల్క హాల్ తీసుకున్న వారు ఈ మూత్ర పిండాల వ్యాధి భారిన పడే అవకాశం ఎక్కువ ఉంది అని హెల్త్ కేర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. అందువలన మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన ఆహారపు అలవాట్లతో భోజనం చేయాలని, ఎక్కువ మంచినీళ్లు త్రాగాలని, ఆ రెగ్యులర్ ఎక్సర్సైజు చేయాలని చెప్పారు. ఫాస్ట్ ఫుడ్, ఆల్కహాలు మరియు స్మోకింగ్ అలవాట్ల ఉన్నవారు, మధుమేహము మరియు అధిక రక్తపోటు ఉన్నవారు మూత్రపిండాల వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువ ఉందని తెలియజేశారు. షాద్ నగర్ ప్రభుత్వ డయాలసిస్ సెంటర్లో చికిత్స పొందుతున్న జగదీశ్వర్ రెడ్డి, అమీరుద్దీన్ మరియు జఫర్ వాలు మాట్లాడుతూ షాద్ నగర్ డయాలసిస్ సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది వారి కుటుంబ సభ్యుల మాదిరి గా చూస్తూ,మాకు చికిత్స అందిస్తున్నారని మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. షాద్ నగర్ డయాలసిస్ సెంటర్లో ప్రతిరోజు 18 మందికి , నెలలో దాదాపుగా 400 మందికి డయాలసిస్ చికిత్స నిర్వహిస్తున్నామని డాక్టర్ శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగా పేషంట్లతో డాక్టర్ శ్రీనివాస రెడ్డి కేకును కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ , హెల్త్ ఎడ్యుకేషన్ జె .శ్రీనివాసులు, ఏ కే సి స్టాఫ్ సిక్బతుల్లా మేనేజర్, అనీష హెచ్ ఆర్ మేనేజర్, మధుసూదన్ ఆరోగ్యశ్రీ మేనేజర్ రాజశేఖర్ డయాలసిస్ సెంటర్ ఇన్చార్జి, ఎం పి హెచ్ జి ఓ లు శ్రావణ్ కుమార్ అండ్ శ్రీనివాసులు మరియు పేషెంట్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ మార్చి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన రాయరాకుల రాజుకుమార్-సహన నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,రామాయలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష-రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి,ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి,మెట్టు నరసింహారెడ్డి,ఈదునూరి ప్రభాకర్, మువ్వ వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో మరోసారి దాతృత్వం చాటిన నెక్కొండ ఎస్సై




**తొలిఅక్షరం/నెక్కొండ మార్చి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ ఐ) మహేందర్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. నెక్కొండ పరిధిలోని బొల్లికొండ గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తిని పాము కాటు వేసింది.దాంతో చికిత్స కోసం నెక్కొండకు రాగా 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో తన వాహనంలో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించిన మానవత్వం చాటుకున్నాడు. దాంతో ఆయనకు పలువురు నెక్కొండ వాసులు, బొల్లికొండ రైతులు మానవత్వానికి నిదర్శనం అని అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలోని రూములకు వేలం పాట



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఇంటి నెంబర్ 1-71/1,1-72/2, లో 2025- 2026 వ, సంవత్సరమునకు షాపింగ్ కాంప్లెక్స్ వేలం తేదీ 18/ 3 /2025,న గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడును.కావున వేలంపాటలో పాల్గొను వారు గ్రామపంచాయతీ నెక్కొండ పేరున రూపాయలు 10,000 రూపాయలను డి.డి తీసి గ్రామపంచాయతీ కార్యాలయంలో 17 /3 /2025 సాయంత్రం ఐదు గంటల వరకు అందించగలరని, నెక్కొండ గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.


## పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి


**తొలి అక్షరం/మంథని: మార్చి 13:** పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మంథని మండలంలో గుంజపడుగు,నాగారం, మల్లెపల్లి,ఎగ్లాస్ పూర్ సూరయ్య పల్లి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఆకాస్మికంగా సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేసి గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరగాలని గ్రామాలలో సేకరించిన తడీ,పొడి చెత్తని శెగ్రిగేషన్ షెడ్డులో వేరు చేసి నాణ్యమైన కంపోస్ట్ ను తయారు చేయాలని గ్రామాలలో ప్రజలకు మంచి నీటి ఎద్దటి రాకుండా పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకొని నీటి ఎద్దటి లేకుండా చూడాలని ఇంటి పన్నుల వసూల్లు తేది:20.03.2025 వరకు 100% పూర్తి చేయవలెనని తదుపరి ఎల్ఆర్ఎస్ అర్జీదారులతో వ్యక్తిగతంగా ఇంటికి ఇంటీకి వెళ్ళి చరవాణి ద్వారా సంప్రదించి మార్చి31 లోపు రుసుము చెల్లించినచో 25% లభించే రాయితి పై అవగాహణ కల్పించి 31.03.2025 లోపు ఆర్జీ దారుల అందరితో ఎల్ ఆర్ఎస్ రుసుము చెల్లించేల చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించినారు. వారి వెంట డివిజనల్ పంచాయతీ అధికారి మంథని కె.సతీష్ కుమార్,మండల పంచాయతీ అధికారి శేషయ్య, సూరి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు..


# నేడు శ్రీనివాస కళ్యాణం

**● శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం ● ఈ కళ్యాణానికి ఎంపీ బలరాం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ రాక**









**తొలి అక్షరం/నర్సింహులపేట, మార్చి 13:** మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువు దీరిన పద్మావతి, అలివేలు మంగమ్మ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో ఆలయం పరిసరాలు బ్రహ్మోత్సవాల శోభను సంతరించుకున్నాయి. సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెలమార్చి 14న నిండు పౌర్ణమి హోలీ రోజున జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి నర్సింహులపేట మండలం నుంచే కాకుండా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్. మహబూబాద్ నర్సంపేట. తొర్రూర్. సూర్యాపేట.జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మార్చి 14న విశ్వకే నారాధన, పుణ్యచనం, అంకురార్పణం, బేరిపూజ, దేవతా రోహణం, హోమం, బలి హరణం తర్వాత రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణం, మార్చి 15 న హోమం, బలి హరణం, పురవీధి సేవ, తీర్థ ప్రసాద గోష్టి, మార్చి 16 న పూర్ణహుతి, ఉద్వాసన, పుష్ప యాగం, ఏకాంత సేవ, మహాదా శీర్వచనంతో ఉత్సవాలు ముగింపు జరగనున్నాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణుగోపాల్ తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం




**గణపురం, మార్చ్ 13 (తొలి అక్షరం):** ఈనెల మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ వినియోగదారుల వార్షికోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రొఫైల్ మోడల్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని, ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు వారం రోజులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని, మనం అవసరం మేరకు మాత్రమే వస్తువులను, పరికరాలను, ఆహార పదార్థాలను, విత్తనాలు, ఎరువులు, మందులు, పండ్లు, కూరగాయలు తదితర సరుకులను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, అనారోగ్యాన్ని కలిగించే కల్తీ,నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ, ఉపాధ్యాయులు యాదగిరి, రాజు, జగన్ రెడ్డి, రాధిక, కవిత, పావని, సింధూర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు

**● మొల్ల జయంతిని అధికారికంగా ప్రకటించాలి**

**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చ్13:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలో బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో మొల్ల మహాకవయిత్రి జయంతి వేడుకలను ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ మహనీయుల రచనలు మనకు స్ఫూర్తిదాయకమని కావున భావితరాలకు కవయిత్రి మొల్ల రచనలు ఎంతో అద్భుతము అని చెప్పవచ్చు మరియు ఈ కార్యక్రమంలో బిసి మహాసభ నాయకులు కవిత్రి మొల్ల మాంబ విగ్రహానికి నమస్కరించి పూలమాలతో మహనీయురాలి నమస్కరించారు ప్రతి ఒక్కరికి మహిళా లోకానికి ప్రతి ఒక్కరికి కవిత్రి మొల్ల మాంబ ఆదర్శంగా తీసుకోవాలి అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో, బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన పా టి ప్రదీప్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచెర్ల యాదయ్య ,శేఖర్ గౌడ్ , రాజేష్, శ్రీకాంత్, వేణుగోపాల్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# పోచారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**● విద్యార్థులె ఉపాధ్యాయులు అయినా వేల**





**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 13:** మండలం లోని పోచారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగిందివిద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి ఆకట్టుకున్నారు..ఎం ఈ ఓ గా రక్షిత్, ఎచ్ ఎం గా వైష్ణవి ఉపాధ్యాయులు గా రిషిత, సిరివెన్నల, మాధురి, మహేష్ వైష్ణవి పాల్గొన్నారు . అనంతరం వార్షికోత్సవ సంబరాల లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమం లు ఆకట్టుకొన్నాయి... కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే నాయకత్వ లక్షణాలు అలవారచుకోవాలన్నారు...ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించారు ఈకార్యక్రమం లో ఎ ఎ పి సి చైర్మన్ సునీత,టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, ఉపాధ్యాయులు కోట మురళి, అంగన్వాడీ టీచర్ ఝాన్సీ, గ్రామస్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు వర్ధంతి

**● సమాధి వద్ద పూలమాల వేసి నివార్ల అర్పించిన వడ్డెకొతపెల్లి గ్రామ ప్రజలు**



**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 13:** మండలం లోని వడ్డేకొతపెల్లి గ్రామంలో పుట్టి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకీ వైద్య సేవలు అందించిన మొట్టమొదటి డాక్టర్ ప్రజలకు దేవుడిగా నిలిచినా నాయకుడిగా నిరాడంబరుడుకి నిండుగా ప్రథమ వర్ధంతి నివాళులు స్నేహశీలి మృదుస్వభావి పూర్వపు చెన్నూరు నియోజకవర్గం ప్రస్తుతం పాలకుర్తి గౌరవనీయులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు స్వర్గీయ విమలాదేవి - యతి రాజారావు గార్ల ప్రథమ పుత్రుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు వారి స్వగ్రామమైన వడ్డేకొత్తపల్లి లోని ఆయన సమాధి వద్దకు వెళ్లి పూలతో అలంకరించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించడం జరిగింది. ఆ తదుపరి వడ్డేకొత్తపల్లిలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల యందు అదేవిధంగా బస్టాండ్ సెంటర్ వద్ద బిస్కెట్లు పండ్ల పంపిణీ కార్యక్రమం ఉమ్మడి కొడకండ్ల మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని రమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యులు చిట్యాల గ్రామ మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి , తొర్రూర్ వాస్తవ్యులు శ్రీ బిందు శ్రీనివాస్ , రైతు కో-ఆర్డినేటర్ తంగళ్ళపెల్లి మల్లికార్జున చారి గ్రామములోని వివిధ పార్టీల నాయకులు డాక్టర్ సాబ్ గారి అభిమానులు కేశబోయిన కుమార స్వామి, బొల్లు ఉషయ్య, మొర్రిగాద్దుల శ్రీనివాస్, ఎర్రగొల్ల రమేష్, దంతాలపల్లి శ్రీనివాస్, కేశబోయిన రామరాజు, దంతాలపల్లి జనార్ధన్, దండుగల ఎల్లయ్య, కేషబోయిన యాకన్న, కేశబొయిన సుభాష్, చట్టు యాకన్న , పాక అనిల్, దూదేకుల సైదులు, పల్లె కోరమల్లు, పల్లె మల్లేష్,బోల్లు వెంకన్న, బోల్లు గణేష్, బోల్లు సతీష్, బోల్లు కుమార్, శ్రీరాం నవీన్, జినుకల మల్లేష్ , దండుగల శ్రీకాంత్ మరియు డాక్టర్ సాబ్ కార్యనిర్వహకుడు పల్లె యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి: గణపురం ఎస్ఐ రేఖ అశోక్



**తొలి అక్షరం/భూపాలపల్లి మార్చ్ 13:** ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగాఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# కెప్టెన్ వేటలో ఢిల్లీ.. ముందు వరుసలో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్





ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన జట్టులో సభ్యులైన ఇద్దరు ఇండియన్ ప్లేయర్లలో ఒకరిని, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ గా ఎంచుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెలలోనే ముగిసిన ఈ మెగాటోర్నీలో భారత్ మూడోసారి ఈ కప్పును కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఢిల్లీ బృందంలో ఉన్న కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ పేర్లు కెప్టెన్సీ చర్చలోకి వస్తున్నట్లు తెలుస్తోంది. రాహుల్.. సీనియర్ వికెట్ కీపర్, టాపార్డర్ బ్యాటర్ కాగా, స్టార్ ఆల్ రౌండర్ గా అక్షర్ పటేల్ గుర్తింపు పొందాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం చూస్తోంది. మెగాటోర్నీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. త్వరలోనే సారథిని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మెగాటోర్నీలో ఇద్దరికి అపార అనుభవం ఉండటం ప్లస్ పాయింట్. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపే అవకాశముంది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు చేపట్టే అవకాశముందని తెలుస్తోంది. ఇక రాహుల్ బ్యాటర్ గా అద్భుతంగా ఆడుతున్నప్పటికీ, అతనికి ఎక్కువ పర్సనల్ మైల్ స్టోన్స్ పై దృష్టి పెట్టి ఆడతాడనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఓపెనర్ గా పవర్ ప్లేలో నెమ్మదిగా ఆడటంపై కూడా అసంతృప్తి ఉంది. ఇక బ్యాటర్ గా కన్సిస్టెంట్ గా రాణిస్తున్నాడు. 2018–2024 వరకు ఏడు సీజన్లలో ఆరుసార్లు 500 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగుసార్లు 600o పరుగులు సాధించిన చరిత్ర ఉంది. 2023లో గాయం కారణంగా మాత్రమే 250o పరుగులు మాత్రమే సాధించాడు. అయితే జట్టు కన్నా ఆరెంజ్ క్యాప్ సాధించడం కోసమే ఆడతాడనే అపవాదు రాహుల్ పై ఉంది. ఇక తనకు కెప్టెన్సీ అనుభవం కూడా బాగానే ఉంది. పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కు నాయకత్వం వహించాడు. రెండు సీజన్లలో లక్నోను ప్లే ఆఫ్స్ కు చేర్చాడు. అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే, రాహుల్ వైపే మొగ్గు చూపించే అవకాశముంది. జట్టు ఐపీఎల్ సన్నాహకాలు ప్రారంభమవుతున్నాయి. ఈనెల 17 నుంచి ఆటగాళ్లు టీమ్ తో కలవడం ప్రారంభమవుతుంది. ఆలోగా కెప్టెన్సీ నిర్ణయాన్ని ఫ్రాంచైజీ ప్రకటించే అవకాశముంది. అయితే ఈ టీమ్ స్క్వాడ్ రిత్యా విదేశీ ఆటగాళ్లను కెప్టెన్లుగా తీసుకునే అవకాశం ఉంది.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం



దా రంగంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు. ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. స్టేడియాన్ని బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానాన్ని పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానన్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

# సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగ్

భారత క్రికెట్లో మాజీ కెప్టెన్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, ప్రస్తుత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మకు కచ్చితంగా ప్రత్యేక స్థానం ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరు ముగ్గురు కలిసి ఎన్నో టోర్నీలు జట్టుకు గెలిపించారు. వీరి ముగ్గురి కలయికలో 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని సాధించిన సంగతి తెలిసిందే. అలాగే జట్టు ప్రతిష్టాత్మక సాధించిన విజయాలైన 2007 టీ20 ప్రపంచకప్ లో ధోనీ, రోహిత్, 2011 వన్డే ప్రపంచకప్ లో ధోనీ, కోహ్లీ, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను సాధించడంతో రోహిత్, కోహ్లీలు కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ముగ్గురు తాజాగా ఒక అకేషన్ లో కనిపించనున్నారు. దానికి భారత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్ కారణం కానున్నాడు. అతని చెల్లిలి పెళ్లి ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరగనుంది. దీనికి ఈ దిగ్గజ త్రయం హాజరుకానున్నారు. పంత్ చెల్లెలు సాక్షి పంత్ కు సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగే ఉంది. తనను లక్షల్లో మంది ఫాలో అవుతున్నారు. పంత్ చెల్లెలు కావడంతోపాటు ట్రావెలాగ్, ట్రెండీ దుస్తులు ధరించడంతో యువతతోపాటు పలు వర్గాల ప్రజలు ఆమెను ఫాలో అవుతన్నారు. తన బాయ్ ఫ్రెండ్ అంకిత్ చౌదరీని పెళ్లి చేసుకోనుంది. ముస్సోరీలో రహస్యంగా జరిగే ఈ వేడుకకు ధోనీ, రోహిత్, కోహ్లీ హాజరయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇక బిజినెస్ మేన్ అయిన అంకిత్ తో తొమ్మిదేళ్లుగా ప్రేమలో మునిగి పోయింది. గతేడాది జనవరిలో లండన్ లో వీళ్లిద్దరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. దీనికి ధోనీ కూడా హాజరయ్యాడు. ఈనెల 22 నుంచి ప్రారంభమవుతున్న ఐపీఎల్ 2025 కు పంత్ రెడీ అవుతున్నాడు. ఈ సీజన్ లో తను లక్నో సూపర్ జెయింట్స్ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. గతేడాది జరిగిన వేలంలో తనను రూ.27 కోట్లకు లక్నో కొనుగోలు చేసింది. టోర్నీ చరిత్రలో పంతే ఖరీదైన ప్లేయర్ కావడం విశేషం. తనను లక్నో కెప్టెన్ గా కూడా యాజమాన్యం నియమించింది. ఇక 2022 డిసెంబర్ లో ప్రాణాపాయ యాక్సిడెంట్ లో గాయపడిన పంత్.. తర్వాత కోలుకుని ఏడాది తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యునిగా ఉన్నాడు. అలాగే ఇటీవల భారత్ సాధించిన చాంపియన్స్ ట్రోఫీ బృందంలోనే తను మెంబర్ గా ఉన్నాడు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు కెప్టెన్సీ వహించిన పంత్.. ఈ ఏడాది లక్నోకు ఆడుతున్నాడు. ఇక ఈనెల 22 నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కాబోతుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఆ తర్వాతి రోజు సన్ రైజర్స్ హైదరాబాద్ తో రాజస్తాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తో చెన్నై సూపర్ కింగ్స్ జట్లు అమీ తుమీ తేల్చుకోబోతున్నాయి. ఈ టోర్నీ మే25 వరకు జరుగనుంది.



# పటిష్టంగా ముంబై ఇండియన్స్..




ఆరంభంలో ఇబ్బంది పడటం.. మధ్యలో పుంజుకోవడం.. చివర్లో చెలరేగి ఆడడం... ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ శైలి ఇది. ఆటలోనే కాదు టైటిల్స్ నెగ్గడంలోనూ ఆ జట్టు తీరు అదే. తొలి ఐదు సీజన్లలో ఒకేసారి ఫైనల్ వరకూ వచ్చిన ముంబై ఇండియన్స్.. తర్వాతి 8 సీజన్లలో ఏకంగా 5 టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు ట్రోఫీలు రోహిత్ శర్మ సారథ్యంలోనే రావడం విశేషం.అయితే ఐపీఎల్ 2022 మెగా వేలం తర్వాత ముంబై ఆధిపత్యానికి బ్రేక్ పడింది. దాంతో గత 3 సీజన్లలో ముంబై దారుణంగా విఫలమైంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో అయితే పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. 2023లో మెరుగైన ప్రదర్శన చేసినా ప్లేఆఫ్స్‌కే పరిమితమైంది. కానీ గతేడాది పేలవ ప్రదర్శనతో అట్టడుగు స్థానంలో నిలిచింది.రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పజెప్పడం ముంబై ఇండియన్స్ ఓటమికి కారణమైంది. అయినా హార్దిక్‌నే కెప్టెన్‌గా కొనసాగించింది. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కోర్ టీమ్‌ను అంటిపెట్టుకున్న ముంబై ఇండియన్స్.. వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనుగోలు చేసింది. భారత స్టార్ ఆటగాళ్లతోనే ముంబైకి సగం బలం రాగా.. బలహీనతలను వేలంలో అధిగమించింది. దాంతోనే పేపర్‌పై చాలా భీకరంగా కనబడుతోంది. మార్చి 23న చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో ముంబై ఇండియన్స్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది.రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రాలతో బలమైన కోర్ టీమ్జస్‌ప్రీత్ బుమ్రా, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్‌లతో పటిష్టంగా ఉన్న పేస్ విభాగంస్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా మిచెల్ సాంట్నర్ ఉండటంవిల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉండటంస్పెషలిస్ట్ ఇండియన్ స్పిన్నర్ లేకపోవడం. కర్ణ్ శర్మపై నమ్మకం ఉంచలేని పరిస్థితి.మిచెల్ సాంట్నర్‌కు ఐపీఎల్ ఆడిన అనుభవం పెద్దగా లేకపోవడంజస్‌ప్రీత్ బుమ్రాకు ఫిట్‌నెస్ సమస్యలుఓవర్‌సీస్ ఆటగాళ్ల కుదింపుబ్యాకప్ ఇండియన్ పేసర్లు, బ్యాటర్లు లేకపోవడం విల్ జాక్స్, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్‌లో ఆడనుండగా.. రాబిన్ మింజ్ వికెట్ కీపర్‌గా బరిలోకి దిగనున్నాడు. అల్లా గజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్ స్పిన్నర్లుగా ఆడనుండగా.. దీపక్ చాహర్, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ పేస్ విభాగాన్ని నడిపించనున్నారు. నమన్ ధీర్, కర్ణ్ శర్మ, గజన్‌ఫర్‌లను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించవచ్చు. ర్యాన్ రికెల్టన్‌కు తుది జట్టులో అవకాశం ఇవ్వాలనుకుంటే విల్ జాక్స్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. అప్పుడు గజన్‌ఫర్ బెంచ్‌కు పరిమితమవుతాడు.ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)విల్ జాక్స్/ర్యాన్ రికెల్టన్, రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రాబిన్ మింజ్ (కీపర్), మిచెల్ సాంట్నర్, అల్లా ఘజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్, దీక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.ఇంపాక్ట్ ప్లేయర్స్: కర్ణ్ శర్మ, నమన్‌ధీర్, గజన్‌ఫర్ముంబై ఇండియన్స్ పూర్తి జట్టు:హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, అల్లా గజన్‌ఫర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, క్రిష్ణన్ శ్రిజిత్, రాజ్ బవా, సత్యనారాయణ రాజు, అర్జున్ టెండూల్కర్, లిజాడ్ విలియమ్స్, విగ్నేష్ పుతుర్.

# ఫైనల్? మ్యాచ్ రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్



2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ రికార్డులు సృష్టించింది. రీసెంట్?గా జరిగిన ఫైనల్ భారత్– న్యూజిలాండ్ ఫైనల్? మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్ సంపాదించింది. ఈ మ్యాచ్?కు 90 కోట్లకుపైగా వ్యూస్ వచ్చాయి. ఏక కాలంలో 6.1 కోట్ల మంది వీక్షించారు. తాజాగా టోర్నీ మొత్తం వ్యూవర్?షిప్ వివరాలు బయటకు వచ్చాయి. ఈ టోర్నీకి ఏకంగా భారత్, చైనా జనాభా కంటే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఫిబ్రవరి 19న ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 09న దిగ్విజయంగా ముగిసింది. ప్రతీ మ్యాచ్? ఉత్కంఠ భరితంగా ఉండడం వల్ల టోర్నీకి భారీ స్థాయిలో ప్రేక్షకుల అదరణ దక్కింది. ఈ మ్యాచ్?లన్నింటినీ జియోస్టార్ లైవ్ స్ట్రీమింగ్ అందించింది. ఈ క్రమంలో టోర్నీ మొత్తానికి 540.3 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియోహాట్‌స్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తాజాగా వెల్లడించారు. అందులో 11వేల కోట్ల నిమిషాల వాచ్?టైమ్? నమోదైంది. కాగా, ఏక కాలంలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది వీక్షించారు. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారీ ప్రేక్షకాదరణ దక్కింది. కోట్ల మంది చూసే అవకాశం వచ్చింది. భారత్– ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా ఒక్క రోజులోనే అత్యధిక సబ్‌స్క్రిప్షన్లను సాధించాం' అని సబ్‌స్క్రిప్షన్ల గురించి? కిరణ్ వెల్లడించారు. హిందీ మాట్లాడే ప్రాంతాల నుంచే 38 శాతం లైవ్ స్ట్రీమింగ్ వ్యూస్ వచ్చినట్లు ఇంకో ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి భారీగా వ్యూస్ వచ్చాయి. తొలిసారి ఐసీసీ ఈవెంట్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసిన జియో హాట్‌స్టార్ 9 ప్రాంతీయ భాషల్లో కామెంటేటరీని అందుబాటులోకి తీసుకొచ్చింది.




## అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్?


**• ఆఅ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన**

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్దతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

## ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?

**• 21 సలార్ రీరిలీజ్...అప్పుడో బుక్ అయిపోయిన టికెట్స్**

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.



## ఎన్టీఆర్ ధరించిన గడియరం ధర ఎంతో తెలుసా..?

జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూ.లు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో





ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయో గించి తయారు చేయబడింది. రిచర్డ్ మిల్లె కంపెనీ ఒక గడియారాన్ని నిర్మించడానికి 2800 గంటలు పట్టిందని చెబుతుంది. ఈ గడియారం చాలా సంక్లిష్టమైన యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్మించబడిందని, దీనిని రూపొందించడానికి చాలా మంది అత్యుత్తమ ఇంజనీర్లు, డిజైనర్లు వందల రోజులు పనిచేశారని కంపెనీ చెబుతోంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2' సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ఆయన హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నారు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమాలో నటించనున్నారు. ఈ రెండు సినిమాల తర్వాతఆయన'దేవర 2'సినిమా చేయడం ప్రారంభిస్తారు.

## మోహన్‌బాబుపై సంచనల ఆరోపణలు



ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి నటుడు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ శివారు జల్‌పల్లి గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని.. దాన్ని నిర్మాత మోహన్‌బాబు బలవంతంగా లాక్కున్నారన్నది చిట్టిమల్లు వాదన. ఆ గెస్ట్‌హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అనాధ ఆశ్రమానికి లేదంటే మిలటరీకి అప్పగించాలని డిమాండ్ చేశాడు. అలాగే మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాడు. చిట్టిమల్లు ఆరోపణలపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య ఆస్తిని మోహన్‌బాబు లాక్కున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని లెటర్ రిలీజ్ చేశారు. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. పాతికేళ్లుగా రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని.. తమ మధ్య ఎలాంటి వివాదాలు లేవన్నారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తామంతా ఒకే కుటుంబంగా ఉంటామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు వెంటనే ఆపాలని లేఖలో కోరారు రఘు.

## తెలుగువారికి నన్ను దగ్గర చేసిన సినిమా యుగాని ఒక్కడు : కార్తీ

తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న ఈ చిత్రం రీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుంది. దాదాపు 3 ఏండ్లు పగలు రాత్రి కష్టపడి చేసిన సినిమా అది. ఇది బాక్సాఫీస్ ట్రెండ్ సెట్టర్. ఈ మూవీ మ్యూజిక్ పరంగా కావచ్చు, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటింది. ఈ సినిమాలో వచ్చిన ఎవర్రా మీరంతా అనే డైలాగ్ ప్రస్తుతం ఒక ట్యాగ్‌లైన్‌గా మారిపోయింది. అందరూ థియేటర్‌కి వెళ్లి సినిమాను ఎంజాయ్ చేయడంటూ కార్తీ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279, 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది.

## రాములమ్మకు సొంతకారు కూడా లేదట..?

సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టిన విజయశాంతి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా ఆమె దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. కోట్లు ఆస్తులున్న విజయశాంతికి సొంత కారు లేదని డాక్యుమెంటేషన్‌లో పేర్కొండడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఎందుకంటే స్టార్ యాక్టర్స్ అంటే లగ్జరీ కార్లు గుర్తుకొస్తాయి. మరి స్టార్ హీరోయిన్ గా దాదాపు 30 ఏళ్ళు సినీ కెరీర్ లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న విజయశాంతి లేడీ అమితాబ్ గా, లేడీ సూపర్ స్టార్ గా ఖ్యాతిగాంచారు. సినీ కెరీర్ పీక్ స్టేజ్ లో ఉండగానే రాజకీయాల్లో అడుగు పెట్టి.. తెలంగాణ తల్లి అనే పార్టీని స్థాపించి తర్వాత తన పార్టీని బిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసింది. బీజేపీ, బీఆర్ఎస్ లో పని చేసిన విజయశాంతి 2023 ఎన్నికల వేళ కాంగ్రెస్ గూటికి చేరింది. ఇప్పుడు చివరి నిమిషంలో ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్నారు. సినీ నటి, నిర్మాత, రాజకీయ నాయకురాలు అయిన విజయశాంతి 30 సంవత్సరాల సినీ కెరీర్ లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో సుమారు 180 సినిమాల్లో నటించారు. కర్తవ్యం సినిమాలో విజయశాంతి నటనకు గానూ జాతీయ సినిమా ఉత్తమ నటి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సీనియ నటి , రాజకీయ నేత దగ్గర కనీసం కారు కూడా లేదని తెలిసి ఆశ్చర్యపోతున్నారు. విజయశాంతి , శ్రీనివాస్ ప్రసాద్ దంపతుల దగ్గర ఉన్న మొత్తం స్థిరాస్తుల విలువ రూ. 115 కోట్లు.స్థిరచరాస్తుల విలువ ఎంత అంటేహైదరాబాద్, చెన్నై లో ఉన్న భూముల గురించి తెలుపుతూ.. విజయశాంతి పేరు మీద 67.5 కోట్ల విలువ చేసే భూములున్నాని.. తన శ్రీనివాస్ ప్రసాద్ పేరు మీద రూ. 45 కోట్లు విలువ చేసే భూములు ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాదు ఈ లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పేరు మీద బ్యాంక్‌లో కోటి రూపాయలు డిపాజిట్ ఉన్నట్లు 2 కిలోల బంగారు నగలు ఉన్నాయని.. వాటి విలువ సుమారు కోటీ 98 లక్షలు ఉంటుందని వెల్లడించారు. తన దగ్గర నగదు 5 లక్షల 92 వేలు ఉన్నాయని.. తన శ్రీనివాస్ ప్రసాద్ దగ్గర 30 వేల నగదు ఉన్నాయని పేర్కొన్నారు.

